మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌కు వినతి

కేటీఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మహదేవపూర్(కాటారం), జనవరి 8 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావును స్థానిక నాయకులు కలిశారు. దళితబంధు పథకం పై వారికి వినతిపత్రం ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఎన్నికల కోడ్ కారణంగా పథకం నిలిచిపోయిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నదని వివరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి సంపత్ పాల్గొన్నారు

మేడారం భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

ములుగు జనవరి 8 (నమస్తే తెలంగాణ): మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి సంక్రాంతి పండుగ నుంచి మేడారంలో వైద్య సేవలను ప్రారంభించాలన్నారు. మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు సైతం ఆహార కల్తీ జరగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

ఏటూరునాగారం, జనవరి 8 : మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్‌లో స్థానిక స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన క్రీడాకారులు ఐదు గోల్డ్, ఐదు బ్రాంచ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను అభినందించారు. మారుమూల ప్రాంతం నుంచి పాల్గొని పతకాలు సాధించడంపై అసోసియేషన్ బృందం హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా పట్టుదలతో ముందుకు సాగాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. రాధిక, సమ్మక్క, ఇమ్రాన్, రవీందర్, కార్తీక్, సాయి కిరణ్, రాజేశ్, అరవింద్, వెంకటసాయి, అఖిల్‌లు పతకాలు పొందినట్లు కుమారస్వామి తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రేంజ్ ఆఫీసర్ నరేందర్, కిరణ్, వావిలాల ఎల్లయ్య, శ్రీనువాస్, శ్రీనువాస్, సాంబశివరావు, స్వామి, ముత్తేశ్ పాల్గొన్నారు.

ఇసుక లారీలను నియంత్రించాలి

మంత్రి సీతక్క

ములుగు రూరల్, జనవరి 8 : ఓవర్‌లోడుతో వచ్చే ఇసుక లారీలను నియంత్రించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క సోమవారం ఓ ప్రకటనలో అధికారులను ఆదేశించారు. మేడారం జాతర సమీపిస్తున్న దృష్ట్యా ఆయా ప్రాంతాల నుంచి మేడారం వచ్చిపోయే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఇసుక లారీల వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అధిక లోడుతో రోడ్లు దెబ్బతింటున్న కారణంగా అధికారులు స్పందించి ఓవర్ లోడ్ లారీలను అనుమతించవద్దన్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 8: శాంతి భద్రతల సమస్యలను ప్రజలు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ నిర్వహించగా వివిధ మండలాల నుంచి వచ్చిన 11 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో పని చేసుందన్నారు. వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు పాల్గొన్నారు.

ఐదో తరగతి అడ్మిషన్ల గడువు పొడగింపు

భూపాలపల్లి రూరల్, జనవరి 8: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల గడువు పొడగించినట్లు జిల్లా కోఆర్డినేటర్ భిక్షపతి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో 2024-25 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల గడువు పోస్టర్‌ను కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు. https:// tswre ls.ac.in ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 98490 68491, 80088 85 026 సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12 to 2pm.
NTW-0334

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కావలెను
Hero Hero షోరూం నందు పని చేయుటకు మెకానిక్‌లు మరియు రిసెప్షనిస్ట్‌లు కావలెను.
VIYONA MOTORS
Cheryala
Hero Showroom
9515157333

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పదిహేను రోజుల్లో అర్హులకు 'డబుల్' ఇండ్లు

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జనవరి 8 : అర్హులైన లబ్ధిదారులకు 15 రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలు అందజేస్తామని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి కలెక్టర్ వినతి పత్రాలు స్వీకరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ భూపాలపల్లి పట్టణంలోని లబ్ధిదారులు వినతిపత్రం ఇచ్చారు. భాస్కర్ గడ్డలో నిర్మించిన 544 డబుల్ బెడ్ రూమ్‌లకు కేసీఆర్ ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసిందని వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి డబుల్ బెడ్‌రూమ్‌లు, భూ సమస్యల పరిష్కారం కోసం 32 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భాస్కర్‌గడ్డలో నిర్మించిన ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిపై అధికారులతో విచారణ చేయిస్తున్నామని చెప్పారు. త్వరలోనే పట్టాలు ఇస్తామని లబ్ధిదారులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. వివిధ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిష్కరించిన వాటి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరణకు గురైతే పూర్తి వివరాలను సంబంధిత అభ్యర్థికి తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమంలో జనార్దన్‌ది కీలక భూమిక

- ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నివాళులర్పిస్తున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం, జనవరి 8 : తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కోల జనార్దన్ కీలక భూమిక పోశించారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం దశదిన కర్మ నిర్వహించగా గండ్ర హాజరయ్యారు. జనార్దన్ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనార్దన్ మృతి పార్టీకి తీరనిలోటని, ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. టీఆర్ఎస్ ఆవిర్భవించిన రోజుల్లో వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ పార్టీలో ముఖ్య భూమికి పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, నాయకులు పోలుసాని లక్ష్మీనర్సింహారావు, భరత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, రామంచ భద్రయ్య, ఎంపీటీసీలు శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, నాయకులు ముక్కెర సాయిలు, ఎండీ చాంద్‌పాషా, తంగళ్లపెల్లి వెంకన్న, బోయిని సాంబయ్య, చందర్, రవి, మొగిలి, సారయ్య, రామకృష్ణ, మార్క మొగిలి, అశోక్, భీష్మాచారి, సాంబయ్య, హఫీజ్ పాల్గొన్నారు.

టీబీ నియంత్రణకు కృషి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అప్పయ్య

ములుగు రూరల్, జనవరి 8 : జిల్లాలో పని చేస్తున్న వైద్యాధికారులు టీబీ నియంత్రణకు కృషి చేయాలని ములుగు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వైద్యాధికారి అల్లెం అప్పయ్య సూచించారు. తన కార్యాలయంలో సోమవారం ఆయన వైద్యాధికారులతో టీబీ నియంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 వరకు ములుగు జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. టీబీ నియంత్రణ, నివారణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి బారిన పడిన వారికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి పీ రవీందర్‌నాయక్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించండి

వెంకటాపూర్, జనవరి 8 : మండలకేంద్రంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు కోరారు. సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, జడ్పీటీసీ గైరుద్రమదేవి మాట్లాడుతూ తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. మారేడుగొండ చెరువు మరమ్మతు చేయాలని, రామప్ప చెరువు కింద సోమి, నల్ల కాలువల్లో షిల్ట్ తీయాలని, కాలువలు మరమ్మతు చేయాలన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. సభలో మండల ప్రత్యేక అధికారి పిల్లి శ్రీపతి, తహసీల్దార్ శివకుమార్, ఇరిగేషన్ డీఈ రవీందర్, మండల వైద్యాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు రూరల్, జనవరి 8 : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీజ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. అనంతరం ఆమె అధికారులతో మాట్లాడారు. ప్రజావాణిలో 23 ఫిర్యాదులు వచ్చాయన్నారు. నిర్లక్ష్యం చేయకుండా తమ శాఖలకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. టెన్త్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇప్పించాలని సూచించారు. యువత కోసం మెగా జాబ్ మేళా నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

టీజీ సెట్ పోస్టర్ల ఆవిష్కరణ

గురుకుల ప్రవేశాల కోసం ఫిబ్రవరి 11న నిర్వహించే ప్రవేశ పరీక్షకు టీజీ సెట్ పోస్టర్లను సోమవారం అదనపు కలెక్టర్ శ్రీజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేశాల కోసం 4వ తరగతి విద్యార్థులు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాంబయ్య పటేల్ పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

గోవిందరావుపేట : మండలంలోని చల్వాయి కస్తూర్బా పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, వంట గది, స్టోర్‌రూంను పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని టాయిలెట్స్, ఆర్‌వో ప్లాంటు మరమత్తు చేయించాలని పాఠశాల ప్రత్యేకాధికారి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించారు. ఆమె వెంట కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి వెంకటలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఐటీడీఏ పీవో అంకిత్
- డైవర్షన్, ఊరట్టం రోడ్డు పరిశీలన

డైవర్షన్ రోడ్డును పరిశీలిస్తున్న పీవో అంకిత్

ఏటూరునాగారం, జనవరి 8 : మండలంలోని దొడ్ల-కొండాయి మధ్యలోని జంపన్నవాగుపై నిర్మించిన డైవర్షన్ రోడ్డు, కొండాయి నుంచి ఊరట్టం మల్లింపు రోడ్డు పనులను ఐటీడీఏ పీవో అంకిత్ సోమవారం పరిశీలించారు. ఇటీవలి వరదలకు వాగుపై బ్రిడ్జి కొట్టుకుపోవడంతో వాగుపై డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ మార్గంలో మేడారం జాతరకు ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వాహనాలు వెళ్లాల్సి ఉన్నందున రోడ్డును పటిష్టం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను పీవో ఆదేశించారు. ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు రోడ్డుపై మట్టి పనులు, చెట్ల పొదల తొలగింపు, రోడ్డు లెవలింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్‌కుమార్‌ఉన్నారు.

క్రీడాకారులకు అభినందనలు..

ఈ నెల 16 నుంచి 19 వరకు నిర్వహించే ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలకు ఏటూరునాగారం ఐటీడీఏ నుంచి ఎంపికైన 55 మంది క్రీడాకారులను ఐటీడీఏ పీవో అంకిత్ సోమవారం అభినందించారు. వచ్చే క్రీడల్లో కూడా ఐటీడీఏ తరపున సత్తా చాటాలన్నారు. ఏపీవో వసంతరావు, డీడీ పోచం, ఎస్‌వో రాజ్‌కుమార్, ఏసీఎంవో రవీందర్, డిప్యూటీ ఈవో సారయ్య, పీజీహెచ్‌ఎం రేవతి, స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, పీడీలు లక్ష్మీనారాయణ, పీఈటీలు బిజ్జు,సునీత ఉన్నారు.

గిరిజన దర్బార్‌లో వినతులు..

ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి వినతులను పీవో అంకిత్ స్వీకరించారు. గురుకులంలో అక్రమంగా నియమించిన నాన్ టీచింగ్ ఉద్యోగులను తొలగించాలని, గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశం పూర్తిగా ఏజెన్సీ విద్యార్థులకు కేటాయించేలా జీవో విడుదల చేయాలని ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్ కుమార్ వినతిపత్రం అందజేశారు. మేడారం జాతరకు ఎడ్ల బండ్ల బాటలు మంజూరు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు బాబు కోరారు.

మేడారంలో భక్తులకు తాగునీరందాలి..

తాడ్వాయి : మేడారం సమ్మక్క-సారలమ్మల మహాజాతరను పురస్కరించుకుని అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు అందేలా ఏర్పాట్లు చేపట్టాలని ఐటీడీఏ పీవో అంకిత్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో కలిసి తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శంకర్, డిప్యూటీ ఇంజినీర్ సతీశ్, సదయ్య తదితరులు ఉన్నారు.

రవినగర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన

గణపురం, జనవరి 8 : మండలంలోని పరుశురాంపల్లి గ్రామ పంచాయతీ పరిధి రవినగర్‌లో సర్పంచ్ తాళ్లపెల్లి మంజులా భాస్కర్‌రావు ఆధ్వర్యంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన దేవతల విగ్రహాలను ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అందించగా, పరుశురాంపల్లి గ్రామానికి చెందిన పెంట రవీందర్ రూ.80వేలతో పోచమ్మ గుడి నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ విగ్రహాలను ప్రతిష్ఠించారు. జడ్పీటీసీ గండ్ర పద్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడుత రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, సొసైటీ డైరెక్టర్ కన్నెబోయినా కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు చోటెమియా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేందర్, నాయకులు రాంరెడ్డి, సంపత్‌రావు, పాల్గొన్నారు.

దేవాదాయశాఖ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు

తాడ్వాయి, జనవరి 8 : మేడారం జాతర పరిసరాల్లో సమ్మక్క, సారలమ్మ దేవాలయానికి ప్రభుత్వం కేటాయించిన భూములకు అధికారులు సోమవారం ఫెన్సింగ్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. జాతర అభివృద్ధిలో భాగంగా కేసీఆర్ ప్రభుత్వం రెడ్డిగూడెం సమీపంలో భక్తులకు విశ్రాంతి షెడ్డులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సుమారు 28ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రస్తుత జాతర నిధుల్లో రూ.50లక్షలను దేవాదాయశాఖ అధికారులు కేటాయించారు. ఆలయ భూములు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు ఫెన్సింగ్ పనులను చేపట్టారు.

ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

ఆర్డీఎంఏ షాహిద్ మసూద్


ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఎంఏ షాహిద్ మసూద్

కృష్ణకాలనీ, జనవరి 8 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ పరిపాలన ప్రాంతీయ సంచాలకుడు (ఆర్డీఎంఏ) షాహిద్ మసూద్ భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్‌ను ఆదేశించారు. సోమవారం ఆయన మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల కంప్యూటరీకరణ సరళిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కంప్యూటరీకరణలో దరఖాస్తుదారుడి వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. టీపీవో సునీల్ కుమార్, టెక్నికల్ అధికారి మానస, ఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన' దరఖాస్తుల డాటా ఎంట్రీ

మహదేవపూర్ (కాటారం) : కాటారం, మహదేవపూర్ మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల వివరాల ఆన్‌లైన్ డాటా ఎంట్రీ కొనసాగుతున్నది. సోమవారం మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, సీఎస్‌సీ సెంటర్‌లో జరుగుతున్న డాటా ఎంట్రీని అధికారులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, ఎంపీడీవోలు రవీంద్రనాథ్, శంకర్‌నాయక్, ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు సమ్మయ్య, దామోదర్‌రెడ్డి, రాజు, సృజన్, సతీశ్, అంజలిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలి

గణపురం, జనవరి 8 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్‌లోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మెసెజీలు పంపుతూ ఓటీపీ చెప్పమనడం, స్క్రాచ్‌కార్డు, ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా గిఫ్ట్ కూపన్లు ఇలా దేశంలో ఎన్నో సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు, ప్రజలు అవగాహన పెంచుకొని ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

వీవీఐపీ భవన శిలాఫలకం అపహరణ

తాడ్వాయి, జనవరి 8 : మేడారం మహాజాతర అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించి వీవీఐపీ భవణ ప్రారంభాత్సవానికి బీఆర్ఎస్ మంత్రుల పేర్లతో సిద్ధం చేసిన శిలాఫలకాన్ని కొందరు వ్యక్తులు తొలిగించారు. గత జాతరలో కేసీఆర్ ప్రభుత్వం జాతర విధులు నిర్వర్తించే వీఐపీ, వీవీఐపీలు విశ్రాంతి తీసుకునేందుకు రూ.1.14 కోట్లతో భవనాన్ని నిర్మించింది. ఆ భవనాన్ని మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్‌ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని తొలిగించారు. దీనిపై అధికారులకు కూడా స్పందించకపోవడం, శిలాఫలకాన్ని తొలిగించిన వారిపై చర్యలు చేపట్టకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఘనంగా మర్రిపెల్లి మల్లన్న బోనాలు

మహదేవపూర్ (కాటారం), జరవరి 8 : కాటారం మండలం ప్రతాపగిరి జీపీ పరిధి మర్రిపెల్లిలో మల్లన్నస్వామి బోనాల జాతర కనులపండువగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మల్లన్నను దర్శించుకొని బోనం సమర్పించారు. పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

గణపురం, జనవరి 8 : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని బుర్రకాయలగూడెంలో సోమవారం రాత్రి చోటు చేసకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ములుగు జిల్లా బండారుపల్లికి చెందిన పూర్ణచందర్, జీవాతరావుల్లెకు చెందిన రాజు బాగిర్థిపేట నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా బుర్రకాయలగూడెం సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న తుమ్మల రాజును ఢీకొట్టారు. దీంతో అతని కాలు విరిగింది. బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108 వాహనంలో ములుగు సివిల్ దవాఖానకు తరలించారు.

జేసీబీ జప్తు చేయడంతో మహిళ ఆత్మహత్య

నాగమణి (ఫైల్)

మంగపేట, జనవరి 8 : ఫైనాన్స్‌లో కిస్తీలు చెల్లించడంలేదని ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు జేసీబీని జప్తు చేయడంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన మండలంలోని రాజుపేటలో సోమవారం జరిగింది. ఎస్సై రవికుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వంగపండు సత్యనారాయణ ఫైనాన్స్‌లో జేసీబీని కొన్నాడు. మూడు నెలలుగా కిస్తీలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ వారు కోర